# DISTRICT INTERMEDIATE EDUCATIONAL OFFICER VISIT ON 13.12.2023

As a part of acquiring skills, Computer Science Vocational Students of Government Junior College, Kothapeta have been attending On Job Training in VKV Government Degree College, Kothapeta from 1.12.2023 to 31.12.2023. District Intermediate Educational Officer Sri SVV Satyanarayana Reddy visited the college today along with Government Junior College, Kothapeta Principal Sri K. Ravi Kumar. They asked the students how the training programme is going on and addressed the students. In this programme Degree College Principal Dr. K. Peddi Raju, Vice Principal T. Rama Devi, JKC Coordinator Dr. G. Srinivasulu, IQAC Coordinator Dr. K. Ankama Rao, Mathematics Lecturer Dr. DCH. Papa Rao, JKC Guest Mentor D. Kavya and Junior College Computer Lecturer T. Sastry participated.





# ఆన్ జాబ్ శిక్షణ ను పరిశీలించిన జిల్లా అధికారి ఎస్.ఎన్ రెడ్డి.



కొత్తపేట,కోస్తా వాణి ప్రతినిధి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట వికెవి డిగ్రీ కళాశాల లో ఒకేషనల్ విద్యార్థులకు జరుగుతున్న ఆన్ జాబ్ శిక్షణను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎస్ వి వి సత్యనారాయణ రెడ్డి గురువారం పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఒకేషనల్ కోర్స్ చదువుతున్న ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఆన్ జాబ్ శిక్షణాలో భాగంగా డిసెంబర్1వ తేదీ నుండి డిసెంబర్ 31వ తేదీ వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ పొందుతారు. శిక్షణ జరుగుతున్న విధానాన్ని సత్యనారాయణ రెడ్డి పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కుంచే పెద్దిరాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కారెం రవికుమార్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. రమాదేవి, జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ జి. శ్రీనివాసులు, డాక్టర్ అంకమరావు, డాక్టర్ డి సి హెచ్. పాపారావు, తనికెళ్ళ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

# నైపుణ్యాభివృద్ధితో ఉన్నత భవిష్యత్

**కొత్తపేట:** సాంకేతిక విద్యలో నైపుణ్యాభివృద్ధి సాధించడం ద్వారా ఉన్నత భవిష్యత్ పొందాలని ఇంటర్మీడియెట్ విద్యాశాఖ జిల్లా అధికారి ఎస్వీవీ సత్యనారాయణరెడ్డి విద్యార్థులకు ఉద్బోధించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ ఒకేషనల్ విభాగంలో కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఆన్ జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జేకేసీ విభాగంలో నెల రోజులు శిక్షణ తీసుకుంటున్నారు. ఆ మేరకు ఈ నెల ఒకటి నుంచి శిక్షణ ప్రారంభమైంది. కాగా బుధవారం ఈ శిక్షణ విధానాన్ని ఇంటర్ విద్యాశాఖాధికారి సత్యనారాయణరెడ్డి పరిశీలించి, విద్యార్థుల అనుభవాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రూ.వేలు ఖర్చుపెట్టి తీసుకునే శిక్షణ ఇక్కడ మీకు ఉచితంగా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పెద్దిరాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కారెం రవికుమార్, జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.శ్రీనివాసులు, ఆ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకుడు తనికెళ్ల శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.